St 1 Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు          తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 3 సంచిక : 100 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 15 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 100 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Wednesday 15 April 2026 PAGES : 8 PRICE : 3/-

# దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర...

## జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్



- ప్రత్యేక అవసరాలు గల 21 మంది విద్యార్థుల ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం
- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమం
- ఉండవల్లిలో యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- కసి, పట్టుదలే మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని విద్యార్థులకు ఉద్బోధ
- సమాజంలో మార్పు కోసం ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్న మంత్రి




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 14)**

కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, ఎదురయ్యే సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందం చేపట్టనున్న నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని తన నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులతో

## క్వాంటంతో డీప్ టెక్ రంగంలో సీఎం చంద్రబాబు ముందడుగు: కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి ప్రశంస




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 14)**


క్వాంటం టెక్నాలజీ రంగంలో ఏపీలో చారిత్రాత్మక ముందడుగు వేసింది. దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసిన క్వాంటం రిఫరెన్స్ టెస్టింగ్ ఫెసిలిటీల ప్రారంభోత్సవంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి అభయ్ కరాందికర్ పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సౌకర్యాలు అందుబాటులోకి రావడం, క్వాంటం విప్లవంలో దేశం ఇస్తున్న ఒక బలమైన సందేశమని ఆయన అభివర్ణించారు. ఈ ఫెసిలిటీల ప్రారంభం, దేశాన్ని సాంకేతికంగా సార్వభౌమ దేశంగా, వికసిత్ భారత్‌గా మార్చే లక్ష్యంలో కీలకమైన ముందడుగు అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభయ్ కరాందికర్ మాట్లాడుతూ, ఐటీ రంగాన్ని సమర్థంగా అందిపుచ్చుకున్న



## సౌర శక్తిని సద్వినియోగం చేసుకోండి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 14)**

సౌర శక్తి ద్వారా విద్యుత్ సమస్యను పరిష్కరించుకోగలమని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అధిక బిల్లులు వస్తున్నాయని బాధపడేవారు వెంటనే సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు నియోజకవర్గంలో 2000కుపైగా గృహాల్లో సోలార్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తు ఏపీ ట్రాన్స్‌కో తీసుకొని గృహ వినియోగదారులకు బిల్లు చెల్లిస్తుందన్నారు. అనంతరం హోంమంత్రి అనిత మాట్లాడుతూ..




## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి: ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 14)**

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం లేఖ రాశారు. రాబోయే 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను అందరూ కలిసికట్టుగా

## వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా: ప్రధాని మోదీ



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 14)**

వచ్చే ఏడాది ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో కుంభమేళా నిర్వహించనున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. కుంభమేళా నిర్వహణకు వీలుగా 'దేవ్‌భూమి'ని శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని..పుణ్యస్థలాల్లో ప్రజలు కూడా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలు ప్రతిబింబించేలా కుంభమేళాను పరిశుభ్రంగా, వైభవంగా జరుపుకొందామన్నారు. దేశవ్యాప్తంగా భక్తులు ఆసక్తిగా ఎదురు చూసే మినీ చార్‌ధామ్ యాత్ర కూడా మరికొన్ని నెలల్లో ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలో భక్తుల రాకతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయన్నారు.

## ఇక చొరబాటుదారులను తరిమికొట్టే సమయం వచ్చింది: అమిత్ షా

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 14)**

దేశంలో నక్సలిజాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా అణిచివేసిందని, ఇప్పుడు చొరబాటుదారులను



తరిమికొట్టే సమయం ఆసన్నమైందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్ ప్రాంతంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు బాంబులు, తూటాలకు ఓట్లతో జవాబు ఇస్తారని అన్నారు.

మమతా బెనర్జీని గద్దె దించాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. రాబోయే ప్రభుత్వం బీజేపీదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ రోజు తృణమూల్ కాంగ్రెస్ గూండాలు అరాచకాలకు స్వస్తి చెప్పి ఇళ్లలోనే ఉండిపోవాలని లేదంటే తమ ప్రభుత్వం

## ఇక్కడేమైనా జరిగితే.. ప్రపంచానికి ఉక్కపోతే..



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 14)**

ప్రపంచంలో అత్యధిక సరకు రవాణా జల మార్గాల్లోనే జరుగుతుంది. ప్రపంచ వాణిజ్యానికి ఈ మార్గాలు జీవనాడుల్లాంటివి. ఇక్కడ ఏ చిన్న ఇబ్బంది తలెత్తినా.. ఆర్థిక వ్యవస్థలకు ఉక్కపోత మొదలవుతుంది. తాజాగా ఒక్క హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతకే చమురు రవాణా 20శాతం స్తంభించింది. ఇక ఎల్పీజీ, ఎరువులు, ప్లాస్టిక్, హీలియం, ఇతర పెట్రో ఉత్పత్తులకు కటకట మొదలైంది. ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి సముద్ర మార్గాలు మరిన్ని ఉన్నాయి. వీటిల్లో చోటు చేసుకొనే చిన్న అలజడి కూడా స్టాక్ మార్కెట్లను కుప్పకూల్చగలదు. అవేంటో తెలుసా..!

**పనామా కాల్వ..! :** అట్లాంటిక్–పసిఫిక్ సముద్రాలను కలుపుతూ ఉత్తర–దక్షిణ అమెరికా మధ్య నిర్మించిన కాల్వ ఇది. అమెరికా నుంచి ఆసియా మార్కెట్ల వైపు సరకు రవాణాకు అత్యంత కీలకమైంది. ఏటా 13,000కు పైగా రవాణా నౌకలు ఈ మార్గంలో ప్రయాణిస్తాయి. ముఖ్యంగా అమెరికా, చైనా,జపాన్, చిలీ, దక్షిణ కొరియా తదితర దేశాలకు కీలకమైంది. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టాక ఈ కాల్వను స్వాధీనం చేసుకోవడానికి తీవ్రంగా యత్నించారు. కానీ, పనామా ప్రతిఘటనతో ట్రంప్ యత్నాలు ప్రస్తుతానికి నెమ్మదించాయి. మళ్లీ ఎప్పుడైనా ఇవి తెరపైకి రావొచ్చు. ఇక వరదలు, కరవు, పొగమంచు, ధూళిమేఘాలు, నౌకల మరమ్మతుల సౌకర్యాలు లేకపోవడం ఈ మార్గంలో ప్రధాన ఇబ్బందులు.

**సూయజ్ కాల్వ..! :** మధ్యధరా సముద్రం నుంచి ఎర్ర సముద్రాన్ని కలుపుతూ ఈజిప్టు భూభాగంలో మానవ నిర్మిత కాల్వ ఇది. 1869లో అందుబాటులోకి వచ్చింది.

## వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది: మంత్రి పార్థసారథి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 14)**

జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం

## జువ్వలదిన్నె షిప్ యార్డ్‌పై వైకాపా నీచ రాజకీయం: మంత్రి అనగాని



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 14)**

జువ్వలదిన్నె షిప్ యార్డ్‌పై వైకాపా నీచ రాజకీయం చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజినీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. దీని ద్వారా ఏపీ మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా నిలవనుందని తెలిపారు. హార్బర్ నిర్మాణం ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయని వ్యాఖ్యానించారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న జగన్.. ఈ ప్రాజెక్టుపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. జగన్ ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఒక్క హార్బర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేకపోయారని విమర్శించారు.

## హౌసింగ్ బోర్డు కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

ఒంగోలు నగర పరిధిలోని 19వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో కోటయ్య మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, అంబేద్కర్ చేసిన త్యాగ ఫలాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మారుతి రావు, మురళీకృష్ణ, హరికృష్ణ, రామారావు, వెంకట్రావు, అంబేద్కర్ అభిమానులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం వైసీపీ పనిచేస్తుంది



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

అంబేద్కర్ ఆశయ సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఆ పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఒంగోలు వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం చెవిరెడ్డి మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగ ఫలాలను అందించి అందరికి స్వేచ్ఛ సమానత్వం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దళితుల సంక్షేమానికి వైసీపీ పెద్దపీట వేస్తే నేడు కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని విస్మరించి రెడ్ బుక్ రాజ్యాంగానికి పెద్ద పీట వేస్తుందని జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆరోపించారు. అనంతరం హోటల్ కోలాస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త చుండూరి రవిబాబు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవ ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు దుంపా రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఏప్రిల్ 14)

పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో వేటపాలెం సెంటర్‌లో గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శం. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ అధ్యక్షులు చింతా శేషు, యూటీఫ్ మండల కమిటీ కర్ణ ప్రసాద్, పింజల మురళి, ఎస్సీ యూత్ నాయకులు బెంజమాన్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర...

ఇలాంటి సాహసయాత్ర నిర్వహించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ నెల ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు 16 రోజుల పాటు ఈ సాహసయాత్ర కొనసాగనుంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 21 మంది విద్యార్థులు (8 మంది బాలికలతో సహా) ఈ బృందంలో ఉన్నారు. వీరంతా సముద్ర మట్టానికి 5,364 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించనున్నారు. ఏప్రిల్ 15న మధ్యాహ్నం ఈ బృందం నేపాల్ రాజధాని ఖాట్మండూకు చేరుకొని, అక్కడి నుంచి తమ యాత్రను ప్రారంభిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై ముఖాముఖి నిర్వహించారు. వారిలో స్ఫూర్తి నింపుతూ, "ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులుగా మీరు ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు వెళ్లడం చాలా ఆసక్తిగా, గర్వంగా ఉంది. సాధారణ వ్యక్తులలో లేని కృషి, పట్టుదల మీలో ఉన్నాయి. జీవితంలో మీరు ఎన్నో అవమానాలు, మాటలు ఎదుర్కొని ఉంటారు. వాటన్నింటినీ అధిగమించి ఈ స్థాయికి రావడం అభినందనీయం. మనలో ఉన్న కసి, పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు.

"మీలాంటి వారిని ప్రోత్సహిస్తే సమాజంలో కూడా గొప్ప మార్పు వస్తుంది. ఈ కార్యక్రమాన్ని నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. మా కుటుంబంలో కూడా ఒకరు మాట తడబాటుతో ఇబ్బంది పడ్డారు. ఎంతోమంది ఎగతాళి చేశారు. దేవుడు ప్రతి కుటుంబానికి ఒక పరీక్ష పెడతాడు, దానిని జయించే శక్తిని కూడా ఇస్తాడు. ఆ శక్తి మీ అందరిలో ఉంది. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి. సమాజం మిమ్మల్ని గౌరవించేలా, సొంత పిల్లల్లా చూసుకునేలా మీరు ఎదగాలి" అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. "ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారు చెప్పినట్టు 'అమ్మకు చెప్పలేని పని చేయవద్దు' అనే మాటను జీవితాంతం గుర్తుంచుకోండి. నా జీవితంలో కూడా ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు ఎంతో సాయం చేశారు. అదేవిధంగా మీరు కూడా సమాజానికి తిరిగి సేవ చేయాలి. కనీసం 10 మందికి సాయపడాలి. మిమ్మల్ని చిన్నచూపు చూడాలంటే భయపడేలా మీ కృషితో, పట్టుదలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని మంత్రి ఉద్బోధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య, దివ్యాంగుల ప్రోత్సాహం, అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించి, వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

## క్వాంటంతో డీప్ టెక్ రంగంలో సీఎం చంద్రబాబు ముందడుగు: కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి ప్రశంస

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇప్పుడు భవిష్యత్ టెక్నాలజీ అయిన డీప్ టెక్ రంగంలోనూ ముందుచూపుతో ముందడుగు వేశారని ప్రశంసించారు. భవిష్యత్ టెక్నాలజీలను ప్రోత్సహించడం ద్వారా పెట్టుబడులు, ప్రగతిని వేగంగా సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. పూర్తి స్వదేశీ టెక్నాలజీతో ఈ క్వాంటం టెస్ట్ బెడ్‌లను నిర్మించడం ద్వారా డీప్ టెక్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు పునాది పడిందని వివరించారు. క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్ తయారీ, సర్టిఫికేషన్‌లో ఈ రిఫరెన్స్ ఫెసిలిటీలు ఒక బెంచ్‌మార్క్‌గా నిలుస్తాయని, నేషనల్ క్వాంటం మిషన్‌ను మరింత ముందుకు తీసుకువెళ్తాయని ఆయన తెలిపారు. కేవలం ఉపకరణాలు మాత్రమే కాకుండా, క్వాంటం కంప్యూటింగ్ ద్వారా కమ్యూనికేషన్, ఫైనాన్స్, డిజైన్లు, ప్రెసిషన్ సెన్సింగ్ వంటి కీలక రంగాల్లో నూతన ఆవిష్కరణలు రావాల్సి ఉందని ఆకాంక్షించారు. ఈ రంగంలో మానవ నైపుణ్యాలను పెంచేందుకు జాతీయ స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని, క్వాంటం నిపుణులను తయారు చేయడంలో ఏపీ ముందంజలో ఉండటం అభినందనీయమని అన్నారు. ప్రైవేటు రంగంలో జరిగే పరిశోధనల కోసం నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా ప్రత్యేక నిధి కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.

### చంద్రబాబు వేగాన్ని దేశమంతా అందుకోవాలి: అజయ్ కుమార్ సూద్

ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రసంగించిన కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక సలహాదారు అజయ్ కుమార్ సూద్, ముఖ్యమంత్రి చంద్రబాబును "విజనరీ సీఎం"గా అభివర్ణించారు. క్వాంటం రిఫరెన్స్ టెస్ట్ ఫెసిలిటీల ద్వారా చంద్రబాబు క్వాంటం రంగంలో విప్లవాన్ని అందిపుచ్చుకున్నారని కొనియాడారు. క్వాంటం టెక్నాలజీలో స్వయం సమృద్ధి సాధించడంలో ఇది కీలకమైన ముందడుగని, భవిష్యత్తులో అమరావతి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం రంగాల్లో దేశానికి హబ్‌గా మారుతుందని జోస్యం చెప్పారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో సీఎం చంద్రబాబు చూపిస్తున్న వేగం దేశవ్యాప్తంగా ప్రతిఫలించాలని ఆకాంక్షించారు. ఐటీ రంగంలో ప్రపంచానికి మన సత్తా చాటినట్లే, క్వాంటం రంగంలోనూ నిపుణులను సత్వరం సిద్ధం చేసుకోవాలని సూచించారు. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ కీలక ముందడుగు వేసిందని, ఈ ప్రయాణాన్ని సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ డెవలప్‌మెంట్‌తో పాటు ఇతర ఆవిష్కరణలకు కూడా విస్తరించాలని కోరారు.

## సౌర శక్తిని సద్వినియోగం చేసుకోండి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ఆరు నెలల్లో పూర్తిగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. అలాగే వీధి రౌడీలను నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి: ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ

బలపరచాలని తన లేఖలో చంద్రబాబు గట్టిగా విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు తన లేఖలో అభిప్రాయపడ్డారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం" అని ఆయన కోరారు. ఈ అంశం రాజకీయాలకు అతీతమైనదని, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని చంద్రబాబు స్పష్టం చేశారు. "మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

## వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా: ప్రధాని మోదీ

ఢిల్లీ–డెహ్రాడూన్ ఎకనమిక్ కారిడార్‌ను ప్రారంభించిన అనంతరం మోదీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల వృద్ధిపై దృష్టిపెట్టినట్లు తెలిపారు.

ప్రస్తుతం ప్రారంభించిన 213 కిలోమీటర్ల హై–స్పీడ్, యాక్సెస్–కంట్రోల్డ్ హైవే ఢిల్లీ– డెహ్రాడూన్ మధ్య ప్రయాణ సమయాన్ని ఆరు గంటల నుంచి రెండున్నర గంటలకు తగ్గిస్తుందన్నారు. కొత్త ప్రాజెక్ట్ వల్ల ఈ ప్రాంత ఆర్థిక స్వరూపం పూర్తిగా మారిపోతుందని.. రోడ్లు, జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రైల్వేలు, విమాన, జలమార్గాలు కలిసి దేశ భవిష్యత్ మార్గాన్ని నిర్దేశిస్తాయన్నారు.

## ఇక చొరబాటుదారులను తరిమికొట్టే సమయం వచ్చింది: అమిత్ షా

వచ్చాక వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. బెంగాల్ సహా అన్ని రాష్ట్రాల్లో ఉన్న చొరబాటు దారులను వెనక్కి పంపిస్తామని అమిత్ షా అన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వం గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతిచ్చారని, కానీ నాటి కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, చొరబాట్లపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పైగా ఉగ్రవాదులకు బిర్యానీతో విందు ఇచ్చిందని ధ్వజమెత్తారు. పహల్గామ్ ఉగ్రదాడికి మోదీ ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకుందని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బ తీసిందని అన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు ఒంటరిగా తిరగాల్సిన అవసరం ఏమొచ్చిందని గతంలో మమతా బెనర్జీ అన్నారని, అలాంటి మాటలు ఆమె పదవికి సిగ్గుచేటు అన్నారు. ఆర్జీకర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్ధరాత్రి కూడా మహిళలు ధైర్యంగా తిరిగే వాతావరణాన్ని తాము బెంగాల్‌లో సృష్టిస్తామని అమిత్ షా తెలిపారు.

## ఇక్కడేమైనా జరిగితే.. ప్రపంచానికి ఉక్కపోతే..

దాదాపు 200 మీటర్ల వెడల్పుతో 163 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. దీనిని దాటేందుకు 15 గంటలకు పైగా సమయం పడుతుంది. ప్రపంచ వాణిజ్యంలో 12%, కంటైనర్ ట్రాఫిక్‌లో 30% శాతానికి ఈ మార్గమే దిక్కు. ఏటా 19,000కు పైగా నౌకలు ప్రయాణిస్తాయి. 2021లో ఎవర్ గివెన్ అనే అతి భారీ నౌక ఈ కాల్వలో అడ్డంతిరగడంతో రవాణాకు తీవ్ర అంతరాయం కలిగింది. దీనిని సరిచేశాక ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకొన్నాయి.

**మలక్కా జలసంధి..** భౌగోళికంగా ఇండోనేసియా, మలేసియా, సింగపూర్ మధ్య ఉంది. భారత్‌కు అతి సమీపంలోని కీలక జలమార్గం కూడా ఇదే. పసిఫిక్–హిందూ మహా సముద్రాలను కలుపుతుంది. దీనిలో అతి ఇరుకైన మార్గం 1.5 నాటికల్ మైళ్లు ఉంది. 30%శాతం ప్రపంచ వాణిజ్యం ఈ మార్గంలోనే జరుగుతుంది. ఇక ప్రపంచ ఫ్యాక్టరీ చైనాకు చేరే ఇంధనానికి ఈ మార్గమే దిక్కు. ఇక 40% కంటైనర్లు ఈ జలాల్లోనే ప్రయాణిస్తాయి.

**హర్మూజ్ జలసంధి..** ఇరాన్–ఒమన్–యూఏఈలో ఈ జలసంధి తీరాలున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సరఫరా అయ్యే 20శాతం ఎల్ఎన్‌జీ, రోజుకు 2 కోట్ల బ్యారెళ్ల చమురు ఈ మార్గం నుంచి వెళుతుంది. గల్ఫ్ దేశాల ఎగుమతులు, దిగుమతులకు ఈ మార్గమే జీవనాడి. ఇరాన్–ఇరాక్ మధ్య, ఇరాన్ అమెరికా మధ్య ఉద్రిక్తతల సమయంలో ఈ జలసంధి దాదాపు మూతపడింది. ప్రస్తుతం అమెరికా, ఇరాన్ రెండూ దీనిలో రవాణాను అడ్డుకొంటున్నాయి.

**బాబ్ ఎల్ మండెప్ జలసంధి..** ఇది యెమన్–జిబూటీ, ఎరిత్రియా తీరాలను పంచుకొంటోంది. ఎర్ర సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌తో కలుపుతుంది. ప్రపంచ వాణిజ్యంలో 12%, కంటైనర్ ట్రాఫిక్‌లో 30% ఈ మార్గం నుంచే వెళుతుంది. కానీ, ఈ ప్రదేశంలో ఇరాన్ మద్దతుదార్లైన హూతీల దాడులు నౌకాయానాన్ని కఠినంగా మార్చేశాయి. 2023లో 26,000 నౌకలు ప్రయాణించగా.. 2025 నాటికి వాటి సంఖ్య 12,700కు పడిపోయింది. చాలా నౌకలు కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గాన్ని ఎంచుకొంటున్నాయి.

**తుర్కియే జలసంధులు..** నల్లసముద్రం–మధ్యదరా సముద్రాన్ని కలుపుతూ తుర్కియేలో బాస్ఫరస్,డర్డనెల్స్ జల సంధులు ఉన్నాయి. నల్ల సముద్రం నుంచి అంతర్జాతీయ సముద్ర జలాల్లోకి నౌకలు చేరాలంటే ఈ మార్గాల్లో ప్రయాణించాల్సిందే. ఆసియా–ఐరోపాను అనుసంధానించే కీలక మార్గాల్లో ఇది కూడా ఒకటి. ప్రపంచ చమురులో 3%, గోధుమల రవాణా 25% ఈ మార్గం నుంచే జరుగుతుంది. తుపానులు, పొగమంచు, యుద్ధాలు ఈ మార్గంలోని ప్రధాన సమస్యలు.

## వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది: మంత్రి పార్థసారథి

కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. "అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చింది" అని మండిపడ్డారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)




భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, సంఘసంస్కర్త, ప్రజాస్వామ్య పరిరక్షకుడు మొట్టమొదటి భారతదేశ న్యాయశాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో చిత్రపటాలకు, విగ్రహాలకు పూలదండలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు, మజ్జిగ పంచిపెట్టి కేకులు కత్తిరించారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా, ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి ఆదినారాయణరెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే కేక్‌ను కత్తిరించి, స్వీట్లు, మజ్జిగ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడని, ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే 140 కోట్ల ప్రజలు గల భారతదేశం అత్యున్నత ప్రజాస్వామ్య దేశంగా నేడు మనగలుగుతుందన్నారు. ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కంకణబద్ధులై పని చేయాలని కోరారు. కార్యక్రమంలో కైపు వెంకటకృష్ణారెడ్డి, గోరంట్ల కోటేశ్వరరావు, బొడ్డు సతీష్ సుదర్శన్ రవి, సయ్యద్ రఫీ, షేక్ రసూల్, పైనశీ మధు, షేక్ రవూఫ్, ఇరిగినేని వెంకట నరసయ్య, ఉంగరాల శ్రీను, ఇ కోటేశ్వరరావు, జాకబ్, గిడ్డియాన్, కొప్పోలు సుబ్బారావు, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు, విమర్శలతో కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుంది

### వైసీపీ జిల్లా పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

ఆరోపణలు, విమర్శలతో కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వైసీపీ జిల్లా పార్లమెంట్ ఇంచార్జీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనపై అధికార పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని మండపడ్డారు. ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు జగన్ నెల్లూరు పర్యటనకు వస్తున్నారని తెలిపారు. వైసీపీ చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు తెలియకూడదు అనే కారణంతోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో డైవర్షన్ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
15.04.26 బుధవారం


## అంబేద్కర్ ఆశయ సాధనకు
# ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేస్తుంది



### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 14)
అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. బాబాసాహెబ్ 135వ జయంతిని పురస్కరించుకుని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలులో నిర్వహించిన వేడుకలలో కలెక్టర్ తో పాటు ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర, ఇతర ప్రజా ప్రతినిధులు, మాజీ మేయర్ గంగాడ సుజాత, దళిత సంఘాల నాయకులతో కలిసి ముందుగా హెచ్‌సిఎం కాలేజీ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటిం చారు. తదుపరి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ సమీపంలోని అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు, అంబేద్కర్ భవనంలోని విగ్రహానికి వీరు పూలమాలలు వేశారు. అనంతరం అంబేద్కర్ భవనంలో బాబా సాహెబ్ జయంతి మహోత్సవం కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, దళిత సంఘాల నాయకులు కేకు కట్ చేసి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, (తరువాయి 4లో...)




## అంబేద్కర్ ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ విజయ సునీత
రాజ్యాంగాన్ని రచించిన అపర మేధావి
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్
ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 14)
సమాజంలో అంటరానితనం, కుల వివక్షత, సామాజిక చైతన్యం కోసం అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను మంగళవారం మార్కాపురంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అంబేద్కర్ (తరువాయి 4లో...)

## వేట విరామానికి వేళాయే

61 రోజులు వేట నిషేధం అమలు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఏప్రిల్ 14)
సముద్రంలో చేపల వేటకు నేటి నుండి కోద్ది రోజుల పాటు బ్రేక్ పడనుంది. సాగర గర్భంలో చేపలు పునరుత్పత్తి సమృద్ధిగా జరిగే సీజన్ ఇదే కావడంతో ఈ రెండు నెలలు మర పడవలతో వేటకు వెళ్లడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు ఇది అమల్లో ఉంటుంది. సంప్రదాయ తెప్పలతో వేటాడుకునే అవకాశం కల్పించింది. మంగళవారం నుంచే వేట నిషేధం అమల్లోకి వస్తుంది. అయితే వేట నిషేధ సమయంలో ప్రభుత్వం అందిస్తున్న పరిహారం సమీప గ్రామల్లోని ప్రతి మత్స్యకారులకు వర్తింపచేయ్యలని సమీప గ్రామస్తులు ప్రభుత్వన్ని అభ్యర్థిస్తూన్నారు. బాపట్ల జిల్లాలో 70 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం విస్తరించివుంది. సముద్ర తీర మండలలైన చిన్నగంజాం, వేటపాలెం, చీరాల, కర్లపాలెం, నిజంపట్నం,రేపల్లె మండలల్లో 12 వేల మత్స్యకారులు, 20 వేల జనాభా సముద్ర సంపదపై అధారపడి వుంది. సదరు కుటుంబాలు చేపల వేట ద్వారా ఉపాధిని పొందుతున్నాయి. జిల్లాలో సుమారు 174 మేకనైజ్డ్ బోట్లు, 3000 పైగా మోటరైజ్డ్ బోట్లపై 300 పైగా నాన్-మోటరైజ్డ్ పై బోట్లు మత్స్యకారులు చేపలవేటను సాగిస్తున్నారు. అయితే చేపలు గుడ్లు పెట్టే దశలో మర, మోటారు బోట్లతో వేటాడితే మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దీంతో ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా 61 రోజుల పాటు వేట నిషేధం అమల్లో ఉంటుంది. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.20వేలు పరిహారం ప్రభుత్వం ఇస్తుంది. ఏపీ మెరైన్ ఫిషింగ్ రెగ్యులేషన్ యాక్ట్ -1995 ప్రకారం వేట నిషేధ సమయంలో సముద్రంలోకి ఎటువంటి బోట్లను అనుమతించరు. దీంతో వేట నిషేధ కాలంలో మత్స్యకారులు ఉపాధి కోల్పోనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మత్స్యకార కుటుంబలకు ఆర్థిక సాయం అందజేస్తుంది. ఒక్కో మోటరైజ్డ్ బోటుకు యజమానితో పాటు ఆరుగురికి, సంప్రదాయ తెప్పకు ముగ్గురి వంతున మత్స్యకారులకూ ఒక్కొక్కరికి రూ.20 వేలు అందజేస్తారు. రిజిస్ట్రేషన్ చేయుంచుకున్న (తరువాయి 4లో...)

## అంబేడ్కర్ ఆదర్శాలతో ముందుకు సాగుదాం

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తి
ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
నెహ్రూ నగర్ లో పీఎం సూర్యఘర్ ప్రారంభించిన మంత్రి
రూ.1.80 కోట్లతో వేసిన బీటీ రోడ్లు ప్రజలకు అంకితం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 14)
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా, ఆయన ఆదర్శాలతో ముందుకు సాగాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరులో మంగళవారం జరిగిన అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో జీవించాలనే ఉద్దేశంతోనే అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. భారత రాజ్యాంగం తర్వాతి కాలంలో అనేక దేశాల (తరువాయి 4లో...)

## బ్రతికున్న కన్నతల్లికే నిప్పు పెట్టిన కన్న కొడుకు
# కన్నతల్లితో సహా ఇంటిని తగలబెట్టాడు

ఒంగోలు గద్దలగుంట రామాలయం సమీపంలో ఘటన
ఉలిక్కిపడ్డ ఒంగోలు
మృతి చెందిన వెంకట రమణమ్మ


మృతి చెందిన వెంకట రమణమ్మ ఫైల్ ఫోటో





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)
బ్రతికున్న కన్న తల్లికి కొడుకు నిప్పు పెట్టిన ఘటన ఒంగోలులోని గద్దలగుంట రామాలయంకి సమీపంలో మంగళవారం వేకువ జామున 5 గంటల సమయంలో చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో అచ్చికాల వెంకటరమణమ్మ (72) అక్కడికక్కడే మృతి చెందారు. నిందితుడు వెంకట కిషోర్ ఘటనా స్థలం నుండి పరారయ్యారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన తర్వాత ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు మీడియాతో మాట్లాడారు. సింగరాయకొండ నుండి ఏడాది క్రితం వెంకటరమణ కుటుంబం గద్దలగుంటలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నివసిస్తున్నారు. చిన్న కుమారుడు వెంకట నారాయణ చెన్నైలో ఉద్యోగం చేస్తుండగా, పెద్ద కుమారుడు వెంకట కిషోర్ తల్లి వద్దనే ఉంటున్నాడు. చెడు వ్యసనాలకు బానిస అయిన కిషోర్‌కు మతిస్థిమితం సరిగా ఉండదని సీఐ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం వేకువ జామున ఇంటిలో నిద్రిస్తున్న తల్లితో పాటు ఇంటికి నిప్పు పెట్టి కిషోర్ పరారయ్యారని సీఐ పేర్కొన్నారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ ఆపాటికే వెంకటరమణమ్మ మృతి చెందినట్లు సిఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలి



విగ్రహానికి జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తదితరులు పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యంలో సామాజిక వివక్షత, అంటరానితనాన్ని ఎదుర్కొని ఎంతో కష్టపడి చదివి అంబేడ్కర్ ఉన్నత విద్యను అభ్యసించిన విషయాన్ని గుర్తు చేశారు. అంటరానితనం నిర్మూలన కోసం, దళితుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి సఫలీ కృతుడయ్యాడని కొనియాడారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని లిఖించుకున్నారని తెలిపారు. దేశ మొదటి న్యాయశాఖ మంత్రిగా సమగ్రంగా బాధ్యతలు నిర్వహించి చరిత్రలో నిలిచిపోయారన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ చదువే ఆయుధంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎదిగారన్నారు. హిందువులకు భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్స్ కు బైబిల్ గ్రంధాలు ఎలానో, భారతదేశంలోని అన్ని మతాలు, కులాలకతీతంగా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తారన్నారు. అటువంటి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించి అపర మేధావిగా ప్రఖ్యాతి చెందారని అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నడుస్తున్నారని, దానికి ఉదాహరణ ఇటీవల పీఎం సూర్య ఘర్ పథకంలో ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానళ్ళను వారి ఇంటి పై అమర్చి ఉచిత విద్యుత్ అందిస్తున్నారన్నారు. మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి కూడా విక్రయించవచ్చని తెలిపారు. మరొకసారి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాగరాజు, ఏఎస్డబ్ల్యూఓ శివ నాయక్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఇతర ఎస్సీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వేట విరామానికి వేళాయే
## 61 రోజులు వేట నిషేధం అమలు

బోటు యజమాని ఇచ్చిన మాత్స్యకారుల జాబితా ఆధారంగా సంబంధిత అధికారులు అర్హులను గుర్తిస్తున్నారు. అయితే అర్హుల గుర్తింపులో గుర్తింపు లేని,వేట మేద అధారపడే మత్స్యకారులకు అన్యాయం జరుగుతుంది అని పలువురు మత్స్యకారులు అరోపిస్తున్నారు. సదరు కుటుంబాలను కూడా అర్హులుగా గుర్తించాలని మత్స్యకారుల నూండి డిమాండ్ల వినిపిస్తున్నాయి.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితి పని చేస్తుంది













ఆత్మస్థైర్యానికి అంబేద్కర్ ప్రతీకగా నిలిచినట్లు చెప్పారు. బాల్యంలో పేదరికంతో గడిపినప్పటికీ ఉన్నత విద్యాభ్యాసం చేసి, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించే ఉన్న స్థానానికి ఎదిగిన అంబేద్కరును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. అంబేద్కర్ స్ఫూర్తితో, పోరాట పటిమతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పేదరికం నిర్మూలించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పి4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్హులందరికీ అందేలా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెడతానని కలెక్టర్ ప్రకటించారు. ఎస్పీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. వారికి పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ దూర దృష్టి కలిగిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ చూపిన బాటలోనే పేదరికం నిర్మూలించేందుకు వివిధ సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ భవనానికి అవసరమైన ఫర్నిచర్, ఇతర మరమ్మతులను రూ.75 లక్షలతో చేపడుతానని ప్రకటించారు. ఈ ప్రాంగణంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఒంగోలు నగరంలో అన్ని వసతులతో ఎస్సీ స్టడీ సెంటర్ ను కూడా పెట్టేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నగరంలో జగ్జీవన్ భవన్ ను కూడా నిర్మిస్తామన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. వన్నె తరగని వ్యక్తిత్వం అంబేద్కర్ సొంతమని అన్నారు. బుద్ధుని తర్వాత భారతదేశంలో జన్మించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని ఆయన వ్యాఖ్యానించారు. బడుగు బలహీన వర్గాల సమస్యలను సమన్వయంతో పనిచేసి పరిష్కరిస్తామని చెప్పారు. రియాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం దూరదృష్టితో ఆలోచించి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిపిఓ వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు నీలం నాగేందర్, ఉసురుపాటి బ్రహ్మయ్య, పాలడుగు విజయేంద్రన్, చప్పిడి వెంగళరావు, బిల్లా చెన్నయ్య, చప్పిడి రవిశంకర్, తోరటి ఆనంద్, జంద్రాజుపల్లి ఆంజనేయులు, కోటి మాదిగ, కత్తి కళ్యాణ్, పెద్దిపోగు కోటేశ్వరరావు, తుల్లిబల్లి అశోక్, కొమ్ము రవిచంద్ర, తిరువీధి బాబు, కొమ్ము సామేలు, లింగంగుంట రవిబాబు, చుండి శ్యాంసన్, చంద్ర బోసు, వర్ల దేవదాసు, రఘురాం, బుద్ధ కోటి, చైతన్య ప్రసాద్, శశికాంత్ భూషణ్, రాజు విమల్, తదితరులు ప్రసంగించారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## బ్రతికున్న కన్నతల్లికే నిప్పు పెట్టిన కన్న కొడుకు కన్నతల్లితో సహా ఇంటిని తగలబెట్టాడు



# అగ్నిప్రమాదాల నివారణే లక్ష్యంగా అగ్నిమాపక శాఖ పని చేస్తుంది

### అగ్నిమాపక వారోత్సవాల వాల్పోస్టర్ ఆవిష్కరనలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

అగ్ని ప్రమాదాల నివారణ లక్ష్యంగా అగ్నిమాపక శాఖ పనిచేస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. నగరంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్‌ను మంగళవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆవిష్కరించారు. ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రమాదాల నివారణ కొరకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తుంటారు అన్నారు. ప్రజలలో అగ్నిప్రమాదాలు నివారణకు విస్తృత ప్రచారం చేయవలసిన అవసరం ఉందని అందుకోసం 101 నంబర్ ని ఉపయోగించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.33 కోట్ల రూపాయలు వ్యయంతో పరికరాలు అందించడం జరిగిందని అన్నారు. అగ్నిమాపక శాఖ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు 101 నెంబర్ ను ఉపయోగించుకుంటే వెంటనే ప్రమాద స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుంటారని బాధితులు రక్షించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఇటీవల మార్కాపురంలో జరిగిన సంఘటనకు ఈ నెంబర్ తెలియకపోవటమే ఒక కారణమని అన్నారు. అగ్ని ప్రమాద సమయంలో ఎంతోమంది అసువులు బాసిన వారినీ స్మరించుకొని వారికి నివాళులర్పించి ప్రతి సంవత్సరం అగ్నిమాపక శాఖ వారోత్సవాలు జరుపుకుంటూ ప్రజలకు అవగాహన కలిపిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు అగ్నిమాపక పరికరాలు చూపించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, బండారు మదన్, సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, సింగరాజు రాంబాబు, శశికాంత్ భూషణ్, గోగినేని రామారావు, అగ్రిమాపక సిబ్బంది పాల్గొన్నారు.











# అంబేడ్కర్ ఆదర్శాలతో ముందుకు సాగుదాం





రాజ్యాంగాలకు స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కులు, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగంలో అనేక నిబంధనలు పొందుపరిచినట్లు వివరించారు. విద్యకు అంబేడ్కర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, జ్ఞానం మన నుంచి ఎవరూ దూరం చేయలేరని అన్నారు. కేవలం చదువుతోనే అంబేడ్కర్ ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తుచేస్తూ, ఆయన పోరాట ఫలితాలను ఆచరిస్తే సమాజం సుఖశాంతులతో అభివృద్ధి చెందుతుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

**సోలార్‌తో విద్యుత్ వినియోగ ఛార్జీలు ఆదా....**

సంతమాగులూరు మండలం నెహ్రూ నగర్ ఎస్సీ కాలనీలో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ పథకం కింద ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లను ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 38 కుటుంబాలు తమ ఇళ్లపై సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో రూ.1.25 లక్షల విలువైన 2 కిలోవాట్ల సోలార్ యూనిట్లను ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఓసీలకు రూ.78 వేల సబ్సిడీ, బీసీ వర్గాలకు రూ.98 వేల సబ్సిడీతో సోలార్ యూనిట్లు అందిస్తున్నట్లు వివరించారు. ఈ యూనిట్ల ద్వారా విద్యుత్ ఛార్జీలు గణనీయంగా తగ్గుతాయని, మిగులు విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలు చేసి లబ్ధిదారులకు నగదు అందిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెంచకుండా, తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అనంతరం నెహ్రూ నగర్‌లో రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్లు, అంతర్గత రహదారులను ప్రజలకు అంకితం చేశారు. ఎవరికైనా అవసరం వచ్చినప్పుడు తాను అండగా ఉంటానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పేదల దేవుడు అంబేద్కర్
# ఆయన బాటలోనే తన ప్రయాణం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 14)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని కందుకూరులోని కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత, ప్రజా సంఘాల నేతలతో కలిసివెళ్లి పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అక్కడే అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. నిర్వాహకులు, రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ ప్రజలు నిత్యం స్మరించుకోవాల్సిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. స్వలాభం చూసుకోకుండా, అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాంతం కష్టపడ్డారని అన్నారు. చిన్నప్పుడు పాఠశాలలో అంటరానితనానికి గురైన తరువాత పట్టుదలతో అందరికీ సమాన హక్కులు కల్పించాలన్న లక్ష్యంతో భారత రాజ్యాంగానికి రూపకర్తగా మారారని ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని నాగేశ్వరరావు చెప్పారు. ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో ఏర్పాటైన నిలువెత్తు విగ్రహాలు అంబేద్కర్ గొప్పతనానికి

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**
**అంబేద్కర్ జయంతి రోజున ఎమ్మెల్యే ఘననివాళి**
**చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించిన ఘనత మాది**
**కందుకూరులో అంబేద్కర్ భవన్ నిర్మిస్తామన్న ఎమ్మెల్యే**



సాక్షాలుగా నిలుస్తున్నాయని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు కొనసాగించేలా, ఆయన చూపిన బాటలోనే తన ప్రయాణం సాగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి స్పష్టం చేశారు. కందుకూరు పట్టణంలో త్వరలో అంబేద్కర్ భవన్ నిర్మించి అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యంగా కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించిన సంగతిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. దళిత బహుజనులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, రూరల్ అధ్యక్షుడు బూస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూరిమిట్ల మాల్యాద్రి, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, ఎస్సీ నేతలు రాయపాటి శ్రీను, గోచిపాతల మోషే, మట్టిగుంట శ్రీను, మెండా లెనిన్, చనుమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, బద్దిపూడి శిఖామణి, మణికే మాల్యాద్రి, సుదర్శి శ్యామ్, కోటపూరి శ్రీను, యల్లంటి మాల్యాద్రి, పులి నాగరాజు, చింతల సింగయ్య, జడ రవీంద్ర, బెంజిమన్, లింగాబత్తిన మాల్యాద్రి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, టిడిపి నేతలు నార్నె రోశయ్య, ముచ్చు శ్రీను, ముచ్చు వేణు, అల్లం వెంకటేశ్వర్లు, కూనం నరేంద్ర, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, కంసాని మయూరి, అశ్విని, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.





## ఘణంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 14)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నగంజాం మండలంలోని అంబేద్కర్ నగర్ లోని అంబెద్కర్ విగ్రహానికి గ్రామ మజీ సర్పంచ్ రాయని ఆత్మారావు అధ్యక్షతన మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘణంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాయని అత్మరావు మాట్లాడుతూ నాటి సమాజంలో పేరుకుపోయిన అనేక సామాజిక రాజకీయ ఆర్థిక రుగ్మతలను అవగాహన చేసుకొని వాటి నిర్మూలనకు కంకణం కట్టుకున్న మహా నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరహరి శ్రీనివాసరావు, సందు శ్రీనివాసరావు, వడ్లమూడి సత్యం, రమేష్, రాజు, ఉదయ భాస్కర్‌రెడ్డి, కుక్కల వెంకటేశ్వర్‌రెడ్డి, కోకి శ్రీనివాస్‌రెడ్డి, పేకా బ్రహ్మం, తుమ్మలపెంట చిన్నా, నరసింహారావు, శ్రీహరి, తగరు దుర్గా, మన్నెం పద్మ, ధన్ రాజులు, ఏడుకొండలు, బడుగు సామిల్, మేక షడ్రక్, షేక్ జిలాని, సుభాని, ఖాజావలి బాజీ, అమీర్జాన్, బడుగు రమేష్, బత్తుల ఏసోబు, బడుగు బాలు, చెంచయ్య, మాచవరపు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## మార్టూరులో నేడు మంత్రి, ఎమ్మెల్యే పర్యటన
## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఏప్రిల్ 14)

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు బుధవారం మార్టూరు మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. ద్వారకాపాడులో ఉదయం 9.30 గంటలకు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద నియోజ కవర్గం లో 13,013 మందికి రూ.159 కోట్ల వ్యయంతో లబ్ధి చేకూ రనుంది. అనంతరం రూ.57 లక్షలతో చేపట్టిన పునర్వ్యవస్థీకృత విద్యుత్ పంపిణీ రంగ పథకం (ఆర్డీఎస్) పనులను ప్రారంభిం చనున్నారు. వలపర్లలో ఉదయం 10.10 గంటలకు ప్రసన్నాం జనేయస్వామి దేవాలయం సమీపంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 11.10 గంటలకు రూ.2. 34 కోట్లతో చేపట్టిన ఆర్డీఎస్ పనులను ప్రారంభించి, చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సరఫరా సర్టిఫికెట్లు అందజేయను న్నారు. మార్టూరులో మధ్యాహ్నం 12 గంటలకు రూ.61 లక్షలతో నిర్మించిన అన్న క్యాంటీన్‌ను ప్రారంభించనున్నారు. అలాగే నాగరాజుపల్లి రోడ్డులో రూ.3.94 కోట్లతో చేపట్టనున్న ఆర్డీఎస్ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు రూ.35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించనున్నారు. రాంనగర్‌లో మధ్యాహ్నం 1.30 గంటలకు రూ.11.50 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించి, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షవాడా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం శ్రీ శ్రీనివాస స్వీట్స్ అండ్ బేకరీ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు పోవాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఫెడరేషన్ ఆఫ్ రిలియబుల్ క్యాపబుల్ ఎంప్లాయీస్ యూనియన్ వారి ఆధ్వర్యంలో ఒంగోలు లోని అంబేద్కర్ భవనం నుండి నిర్వహించిన ర్యాలీని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ చిన ఓబులేసు మీడియా తో మాట్లాడుతూ, ఫోర్స్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకుని వాక్ ఫర్ ఈక్వాలిటీ నినాదంతో ర్యాలీని నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు పోవాలన్నారు. భారతదేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, వారు రాజ్యాంగంలో పొందుపర్చిన రైట్ టు లివ్, రైట్ టు ఈక్వాలిటీ, రైట్ టు స్పీచ్ వంటి ప్రాథమిక హక్కుల వల్ల సమాజంలో ప్రతి వర్గానికి, ప్రతి కులానికి సమానత్వం మరియు గౌరవం లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. ఈ ర్యాలీలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీ లక్ష్మా నాయక్, ఫెడరేషన్ ఆఫ్ రిలయబుల్ క్యాపబుల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం
## కరస్పాండెంట్ రత్నం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 14)

బద్వేల్ పట్టణంలోని స్థానిక రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 135 జయంతి సందర్భంగాకరస్పాండెంట్ రత్నం, డైరెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుండే సామాజిక వివక్షత కారణంగా ఆయన ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ తన కలలను, ఆశయాలను ఎన్నడూ వదులుకోలేదు. విజయానికి విద్య కీలకం అని బలంగా విశ్వసించారు. ఆయన కఠోరంగా చదువుకొని కొలంబియా విశ్వవిద్యాలయం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి డిగ్రీలు పొందారు. అభ్యసనం పట్ల ఆయనకున్న అంకితభావం, ఆయన్ను న్యాయం మరియు సమానత్వం కోసం ఒక శక్తివంతమైన స్వరంగా నిలబెట్టింది. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని జరుపుకుంటాము అన్నారు. ఆయన చేసిన సేవలను స్మరించు కుంటూ మానవత్వం మరియు విద్యపై ఆయన సందేశాన్ని వ్యాప్తి చేస్తారు. బలంగా ఉండాలని కష్టపడి పని చేయాలని, ఎల్లప్పుడు సరైన దానికోసం నిలబడాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం మనకు బోధిస్తుందన్నార. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ జి సుబ్బయ్య, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు సరోజమ్మ, బ్యూలా, అనూష, కల్పన, లాల్ బూ, అంజలి, రాజ కుమారి, నాగలక్ష్మి, జిలాని, రజియా, హరిత, పార్వతి, నాగయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తంగిరాలపల్లి పంచాయతీ ఎస్సీపాలెం స్కూల్లో అంబేడ్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 14)

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి తంగిరాలపల్లి పంచాయతీ ఎస్సీ పాలెం స్కూల్‌లో ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క శీను మాట్లాడుతూ జాతి లేని, మతం లేని, కులం లేని భారత రాజ్యం–అంబేద్కర్ స్వప్నం అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం ఆయన ఆయుధాలు ఆయన దీక్షలో మనం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఏపిఆర్‌డిసి డైరెక్టర్ నక్కా శ్రీను, యర్రగొండపాలెం ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహం, యూనిట్ ఇంచార్జ్ తోకలు ఎల్లయ్య, స్కూల్ హెచ్‌ఎం, పంచాయతీ సెక్రెటరీ అనిల్, బాలాజీ, కీర్తి, సంధ్యారాణి, అన్నంగి గురవయ్య, లింగాల లక్ష్మయ్య, గుమ్మడి చిన్న కొండయ్య, తోకల వెంకటేష్, కుర్రా శివ సాయి, లింగాల యోనా, తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ గిద్దలూరు డివిజన్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 14)

గిద్దలూరు డివిజన్ పరిధిలోని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, సభ్యులు, సీనియర్ కామ్రేడ్స్ తదితరులు కలిసి గిద్దలూరు క్లబ్ రోడ్డు ఎదురుగా ఉన్న బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు యూటీఎఫ్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొమరోలు మండల విద్యాశాఖ అధికారి కావడి వెంకటేశ్వర్లు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సంచుల శ్రీనివాసులు, జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఆవులరాజు, గిద్దలూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రా రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రాచర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘురాం, రంగారెడ్డి కొమరోలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిలర్స్ ఈ. వెంకటేశ్వర్లు, ఏ వెంకటేశ్వర్ రెడ్డి, రంగనాయకులు, ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు జయ చంద్రారెడ్డి, శివరామి రెడ్డి, పులి రమణారెడ్డి, ఉపాధ్యక్షులు ఖాదర్, ట్రెజరర్స్ హరిప్రసాద్, సుబ్బరాయుడు, మూడు మండలాల సభ్యులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## వైసీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, పార్టీ ప్రజా ప్రతినిధులు మండల వైస్ యంపిపి, కందుకూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీల అధ్యక్షుడు సయ్యద్ ఫజల్, రాధా మాధవి (యంపిటిసి), పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల ధనకోటి, జిల్లా బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, ఎస్సీ సెల్ నాయకులు వెలిచెర్ల చంద్రశేఖర్, కట్టా శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సుల్తాన్ షరీఫ్, నియోజకవర్గ నాయకులు మర్లపాటి అధాం, మద్దసాని నవీన్, చేవూరి శ్రీనివాస్ మూర్తి, టౌన్ అధ్యక్షులు, మండల నాయకులు చేజెర్ల వెంకట్రామిరెడ్డి, మానం సుబ్బారావు, వత్సవాయి రమేష్, సయ్యద్ దస్తగిరి సాహెబ్, సన్నెబోయిన సుధాకర్, జంపని అనురాధ, రాయపాటి శివ, సయ్యద్ సాహుల్, దాసరి రాము, సుదర్శి శ్రీహరి, షేక్ అహ్మద్ భాషా , మేడిద ప్రేమనాథ్, చెలంచర్ల శ్రీనివాసులు, చింతం నిషాంత్‌రెడ్డి, తెడ్డు శ్రీనివాసరెడ్డి, రావూరి బాలయ్య, యర్రజోన్న మాధవ, పాలెం లక్ష్మీ నారాయణ, లకంరాజు శ్రీనివాసరాజు, దాసరి రమేష్, సిహెచ్ శ్రీనివాసులు, మండల సోషల్ మీడియా ఆలూరి మధు, ప్రజలు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో
# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)
యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకు స్థానిక కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినారు. జిల్లా సహాధ్యక్షుడు వై వెంకట్రావు అధ్యక్షతన సభ నిర్వహణ జరిగింది ఈ సభ లో రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ప్రపంచంలో అతిపెద్దదైన లిఖిత రాజ్యాంగాన్ని అందించడం జరిగిందని రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులు ద్వారా భారత దేశంలోనే ప్రతి పిల్లవాడు చదువుకునే హక్కు కలిగి ఉన్నారని అదేవిధంగా భారతదేశంలోని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క స్త్రీ పురుషుడు కి కులము, మతము, జాతి, వర్గము ప్రాంతము బేధము లేకుండా ఓటు హక్కు కలిగించిన ఘనత అంబేద్కర్ దక్కుతుందని కొనియాడారు రాజ్యాంగం కల్పించిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రిటైర్మెంట్ అనంతరం సామాజిక భద్రతలో భాగంగా పెన్షన్ సౌకర్యం కల్పించిందని కానీ నేటి ప్రభుత్వాలు అవి కాలారాస్తు తమకు అనుకూలంగా వారికి ఇష్టం వచ్చినట్టు వారి యొక్క జీతాలు,పెన్షన్లు పెంచుకుంటున్నారని 30 సంవత్సరాల ప్రభుత్వ సర్వీస్ చేసిన ఉద్యోగికి పెన్షన్ లేకుండా చేయటం చాలా దుర్మార్గమని అన్నారు. ఇంకా సమాజంలో ఆర్థిక, రాజకీయ, సాంఘిక అసమానతలు కొనసాగుతున్నాయని వాటి ని యుటిఎఫ్ కార్యకర్తగా మనం ఎదుర్కోవలసి వస్తుందని వాటి నివారణ కోసం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువులో మనము ఒక గంట అదనంగాపని చేసి సమాజ అభివృద్ధికి అసమానతలను తొలగించడానికి ఉపయోగపడాలని ఉపాధ్యాయులను కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనము నుండి చదువుకునే ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి అనేక ఒడిదుడులు, అవమానాలను ఎదుర్కొని మానసిక ధైర్యంతో పట్టుదలతో విద్యను అభ్యసించి ప్రపంచంలోని ఎవరు సాధించని 32 డిగ్రీల పట్టాలను పొంది ప్రపంచ మేధావుల్లో ఒకరుగా గుర్తింపు పొందారు అని అన్నారు బరోడా మహారాజ్ ఆస్థానములో ఉద్యోగం చేసే రోజుల్లో అవమానాలు ఎదుర్కొని ఆ తరువాత, ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి మహార్ చెరువు ఉద్యమాన్ని, కాలారం టెంపుల్ ఉద్యమాన్ని పోరాటాలని నడిపి విజయం సాధించారు అనంతరం స్వాతంత్ర ఉద్యమంలో కూడా సైమన్ కమిషన్ వచ్చిన సందర్భంలో మరియు మొదటి రౌండ్ టేబుల్ సమావేశానికి ఇంగ్లాండ్‌లోని లండన్ నగరానికి వెళ్లి, భారతదేశంలోనే నిమ్నజాతుల ఆర్థిక, రాజకీయ, సామాజిక వెనుకబాటుతనాన్ని వివరించిన ఘనత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కి చెందుతుందని, రాజ్యాంగం రచనా సంఘం కమిటీ చైర్మన్‌గా ఉండి ప్రపంచంలో అనేక దేశాలు పర్యటించి ఆయాదేశాల రాజ్యాంగంలోని ముఖ్య లక్షణాలను క్రోడీకరించి ప్రపంచంలో అతి పెద్దదైన లిఖిత రాజ్యాంగంగా భారత ప్రజలకు అందించిన ఘనత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శిఎం సంధ్యారాణి, జెవివి రాష్ట్ర నాయకులు జయప్రకాష్, ఆల్ పెన్షనర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జివి శేషయ్య, కొత్తపట్నం మండల అధ్యక్షుడు తాత వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి టీవీ రమణమూర్తి, ఒంగోలు మండల అధ్యక్షుడు ధార్ల శ్రీను, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ ఉమామహేశ్వరరావు, సీనియర్ నాయకులు కాట్రగడ్డ నరసింహారావు, ఎన్జీపాడు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ మాలకొండయ్య, బొజ్జ ఆంజనేయులు, యర్రా శ్రీనివాసరావు, రత్నాకర్, గుమళ్ళ హరిబాబు, పుచ్చకాయల వెంకట్రావు, సూరత్ బాషా, కొల్లిబోయినా శ్రీనివాసరావు, ముప్పరాజు వీరయ్య, అబ్దుల్ ఖాదర్ జిలాని, సుధాకర్, దివి జనార్ధన్, కట్ట సురేష్, జలదంకి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 14)
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలో అన్ని గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరవలేనిది అన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి పుల్లారావు, ఎంపీడీవో సుజాత, ఏపీవో సుధాకర్, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, పల్లపోతు రమేష్ బాబు, మండవ మురళీమోహన్, ఎంపీటీసీ గంధం స్వప్న, అనుమోలు సుధాకర్ బాబు, చుండి సింగయ్య, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)
స్థానిక ముంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా వహించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ నవభారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రముఖ విద్యావేత్తగా, మహామేధావిగా, న్యాయశాస్త్ర కోవిదుడుగా జాతీయ నాయకుడుగా, దళితుల పాలిట పెన్నిధిగా చరిత్ర పుటలలో తనకు తానుగా ప్రత్యేక స్థానంను సంతరించుకున్న మహా మనిషి అని ,నిమ్న కులమున పుట్టినను తన మెద సంపత్తితో అగ్ర స్థానం వహించి సకల జనావళిచే ప్రశంసలు అందుకున్న ఘనుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకుడు ఆర్ జోసెప్ మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అనేక సేవలు చేశాడని ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించేలా ఉండటం ఎంతో గొప్ప విషయం అని విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సమాజానికి ఉపయోగపడేవిధంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్ర బాబు, పి నీలిమ బి శ్యామల, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు వై పూర్ణచంద్రరావు, కె రాయుడు, సతీష్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అనమనమూరులో గ్రామసభ నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఏప్రిల్ 14)
మండలంలోని అనమనమూరు గ్రామంలో గ్రామ పంచాయతీ నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వీర రాఘవయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షులు జంపు హరిబాబు, సెక్రటరీ పద్మంజలి, నాగూర్, గోపీలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ వీర రాఘవయ్య జలధార- జల హారతి, ఎన్ ఆర్ జి ఎస్ కార్యక్రమం కింద అవసరమైన పనులను గుర్తించుట, ఇతర అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించుట, నిధుల లభ్యత ను బట్టి పని చేయుట తదితర అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం పోరాడటమే అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి

### కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కే మాబు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)
కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక చైతన్య బైక్ యాత్ర ఈరోజు ఒంగోలు నగరానికి చేరుకుంది. గాంధీనగర్ సెంటర్‌లో యాత్రకు స్వాగతం పలుకుతూ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్, భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం వద్ద ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. సభకు హాజరైన కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కే మాబు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలోని అట్టడుగు వర్గాల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను స్థాపించాడని,కాని అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధంగా నేడు దేశంలో మను వాద శక్తులు రాజ్యాంగాన్ని బలహీనపరచే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. రాబోయే రోజుల్లో ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని, అదే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అవుతుందని ఆయన పిలుపునిచ్చారు. దళితులపై దాడులు, వివక్ష, అంటరానితనం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఈ అన్యాయాలపై ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని అన్నారు. పాలకులు దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో మోసం చేస్తున్నారని, మహనీయుల జయంతులను కేవలం పూలమాలలకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు. దళితుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రజా ఉద్యమాలే మార్గమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ సామాజిక చైతన్య యాత్ర బృందం నాయకులు, లివ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నిరసన వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు విమోజేష్ వెంకటేశ్వర్లు, సిఐటి నాయకులు బంకా సుబ్బారావు మస్తాన్ నరేంద్ర, ఆవాజ్ నాయకులు హుస్సేన్, సిఐటియు నాయకులు దామా శ్రీనివాసులు, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్, పత్రికా నాయకులు ఎస్వీ బ్రహ్మం తంబి శ్రీనివాసులు, ఎన్ వీరాస్వామి, పీరు, రావూరి శ్రీనివాసరావు, సిహెచ్ రాంబాబు, రాజ్యలక్ష్మి శ్రీనివాసరావు, కె శ్యామ్, పి రంగయ్య, శేషయ్య, దాసు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 14)
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పొన్నలూరు వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గౌడపేరు విజయ్కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ శ్రేణులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, పల్లపోలు బాలకోటిరెడ్డి, పిల్లి తిరుపతిరెడ్డి, కాటా మాధవరావు, పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, తవ్వా బ్రహ్మరెడ్డి, కనపర్తి గోవిందమ్మ, యర్రా రామకృష్ణ, కాటా మల్లికార్జున, గడ్డం మాల్యాద్రి, గుత్తికొండ కళ్యాణి, నాలి వంశీకృష్ణ, పిల్లిపోగు జీవన్ కుమార్, దారా మాధవరావు, మన్నెం రవణయ్య, ఎస్కె మస్తాన్ వలి, నవులూరి మధు, ఇడవలపాటి మాధవ, దావులూరి మాల్యాద్రి, గొర్రెపాటి మహేష్, నూకతోటి ఏడుకొండలు, ఇండ్లా శీనమ్మ. పచ్చవ వంశీకృష్ణ, ముట్లూరి మోజస్, జడ భరత్, కప్పల దానియేలు, కొలనేని మాలకొండయ్య, ముత్తంగి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేద్దాం
## ఎమ్మెల్యే మాలకొండయ్య

(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 14)
భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చీరాల పట్టణంలోని ముక్కోనుపు పార్కు వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా టిటిడి కళ్యాణ మండపం నుండి ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు ముక్కోనుపు పార్కు వరకు ప్రదర్శనగా చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ, అణగారిన వర్గాలకు స్వరంగా నిలిచి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో విద్య ద్వారానే మార్పు సాధ్యమని బాబాసాహెబ్ నమ్మకం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. చీరాల నియోజకవర్గంలో కుల, మత భేదాలకు అతీతంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.








# అంబేద్కర్ జయంతి సందర్భంగా
# ప్రజాసేవకు వేదికగా కంటి శిబిరం




## ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో మెగా వైద్య శిబిరం
## ప్రజల నుంచి వైద్య శిబిరానికి విశేష స్పందన





(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఏప్రిల్ 14)

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజాసేవను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏలూరి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఈ శిబిరాన్ని నిర్వహించారు. తొలుత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలకు, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం సమాజపట్ల బాధ్యతగా భావిస్తున్నామని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు బి.ఆర్. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకున్నారని అన్నారు. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు" అనే ఎన్టీఆర్ ప్రబోధం అంబేద్కర్ స్ఫూర్తి నుండి వచ్చిందే నని చెప్పారు. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ గా ఎన్టీఆర్ ఉన్నప్పుడే అంబేద్కర్కు భారతరత్న అవార్డు ప్రకటించారని గుర్తు చేశారు. పార్లమెంటు హాల్లో డా.అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి గౌరవించారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు రాజ్యాధికారం కోసం అంకితభావంతో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నారని అభిప్రాయపడ్డారు. శిబిరంలో వైద్యులు రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించి అనంతరం కంటి పరీక్షలు చేశారు. మొత్తం 475 మంది హాజరుకాగా, అందులో 197 మందిని శస్త్రచికిత్స కోసం గుర్తించి రిఫర్ చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, బాపట్ల పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, కార్పొరేషన్ డైరెక్టర్లు షేక్ హుస్సేన్, షేక్ శంషుద్దీన్, కారుమంచి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్య చౌదరి, పొద వీరయ్య, తొండెపు ఆదినారాయణ, ఎస్సీ సెల్ నేతలు బేతపూడి సురేష్, దేవతోటి నాగరాజు,కామేపల్లి హరిబాబు, జనార్ధన్, రజాక్, ఫరూక్, ఏసుపాదం, మందపాటి అంజయ్య, కమ్మ శివ నాగేశ్వరరావు, గొట్టిపాటి వెంకట్రావు, అట్లూరి చిట్టియ్య, ఈదర అనిల్, పెంట్యాల శ్రీను, పెంట్యాల శరత్, శివరాత్రి శ్రీనివాసరావు, సుబ్బరామయ్య, జంజనం సాయి, నాలి నాగరాజు, జాష్టి బాబు, కొల్లా శ్రీనివాసరావు, కరణం మారుతి, హనుమంతరావు, శ్రీను, బ్రహ్మయ్య, తారక రామారావు, వజ్రా వీరాంజనేయులు, జంపాని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం మెచ్చిన మహానేత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

### గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు దార్ల రత్న కుమార్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 14)

ప్రపంచం మెచ్చిన మహా నేత,నవ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ జ్ఞాని, న్యాయ కోవిదుడు, దేశ దిక్సూచి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు దార్ల రత్న కుమార్ తెలిపారు. గురువారం న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక కోర్టు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం నిర్వహించి ఘనమైన నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో దార్ల రత్నకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి హక్కులను ప్రసాదించి వారి అభివృద్ధికి తోడ్పడిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో ఉన్న అంటరానితనం వివక్షతను రూపుమాపడానికి ఆజన్మాంతం పోరాడిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సమాజంలో ఉన్న చీకట్లను తొలగించుటకు విద్య ఒక్కటే ఆయుధమని, ప్రతి ఒక్కరూ చదువుకొని సమాజ అభ్యుదయానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్, సామాజికవేత్త బత్తుల నరసింహారావు, లింగాల శ్రీను, జక్కల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ముండ్ల బ్రదర్స్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 14)

యర్రగొండపాలెంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, దేశ తొలి న్యాయ శాఖ మంత్రి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముండ్ల తిమోతి, ముండ్ల యల్లమందయ్యలు ఆయన విగ్రహానికి పూమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు.

## తహసిల్దార్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)

మండల తహశీల్దారు కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఏవి రవిశంకర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అలాగే వారి స్ఫూర్తి తోటి సమాజంలో అసమానతలు రూపు మాపి సమసమాజ స్థాపనకు అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, విఆర్ఓలు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌కు నివాళులర్పించిన ఎరిక్షన్‌బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 14)

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి జెఏసి ఆధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారతదేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను అందించిన మహానుభావుడన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడన్నారు. సమాజంలో ఉన్న అంటరానితనం, వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు ఆయన చేసిన కృషి అపారమైనదని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిన ఘనత అంబేద్కర్ దేనని, విద్య, సామాజిక న్యాయం, హక్కుల సాధనలో యువత అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలన్నారు. ప్రజాస్వామ్య బలానికి రాజ్యాంగమే ఆధారం, ఆ రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సమాజ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన ప్రకాశం జిల్లా పోలీసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎఆర్ కార్యాలయం, అన్ని పోలీస్ స్టేషన్ లో ఆ మహనీయుని చిత్రపటానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని 'మౌ'లో జన్మించారు. అంబేద్కర్ గారు గొప్ప విద్యావేత్త, మహా జ్ఞాని, న్యాయవాది, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడని, దేశ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో, పరస్పర గౌరవంతో వసుధైక కుటుంబంలా కలిసిమెలసి జీవించాలని, పేదలు, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడ్డారని, అంటరానితనం, వివక్ష నిర్మూలించాలని అలుపెరగని పోరాటం చేసిన కృషీ చేశారని కొనియాడారు. చట్టం ముందు అందరూ సమానం అనే తిరుగులేని హక్కును ఈ దేశపౌరులందరికీ రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన మహామనిషన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





## తల్లి, కూతురి పై హత్యాయత్నం చేసిన నిందితుడు అరెస్ట్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 14)



మండలంలోని చెరువుకొమ్మపాలెం గ్రామంలో తల్లి, కూతురిపై ఇనుప రెంచితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం ఈ నెల 10వ తేదీన చెరువుకొమ్మపాలెం గ్రామానికి చెందిన యెలనాటి లక్ష్మణ్ రావు (29) వ్యక్తిగత విభేదాల కారణంగా తల్లి, కూతురిపై ఇనుప రెంచితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు.ఈ క్రమంలో నిందితుడు పరారీలో ఉండగా, అద్దంకి సీఐ ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి, సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో జార్లపాలెం బస్ స్టాండ్ వద్ద అతనిని అదుపులోకి తీసుకున్నారు. తదనంతరం నిందితుడిని అద్దంకి గౌరవ న్యాయస్థానం ముందు హాజరు పరచగా, మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం అతనిని ఒంగోలు జిల్లా జైలుకు తరలించినట్లు సీఐ సుబ్బరాజు తెలియజేశారు.

## ఇనిమెర్ల గ్రామంలో అంబేద్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఏప్రిల్ 14)

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండలంలోని ఇనిమెర్ల గ్రామంలో అంబేద్కర్ జయంతిని టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధికారులు, గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జార్జి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 14)

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, అంతర్జాతీయ మేధావి భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా మంగళవారం కళాశాల ప్రాంగణంలో గల అంబేద్కర్ భవన్ నందు గల ఆ మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం మస్తానయ్య, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ డానియల్, వివిధ విభాగాధిపతులు పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల సాంకేతిక సలహాదారు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తమ సందేశంలో సమ సమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషి సల్పిన సంఘ సంస్కర్త భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని, వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జై భీమ్ నినాదాలతో కళాశాల ప్రాంగణం మార్మోగింది. అనంతరం అతిధులు జయంతి సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపల్ ఎస్ జోసఫ్, డాక్టర్ పీపీఎస్ నాయక్, వైవీ ఆది సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పీవో సురేష్ కుమార్, ఎన్‌సీసీ ఏఎన్‌వో కాప్షన్ అల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బందితో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిరియం శ్రీనివాసులు రిమ్స్‌కు తరలింపు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

గత మూడు రోజులుగా బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా ఒంగోలు రాంనగర్ మొదటి లైను విద్యుత్ భవన్ ఎదురు కాటమరాజు విగ్రహం దగ్గర నిరాహారదీక్ష చేస్తున్న బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ మిరియం శ్రీనివాసులను ఎట్టకేలకు మంగళవారం రాత్రి పోలీసులు రిమ్స్‌కు తరలించారు. ఆరోగ్యం క్షీణించడంతో వైద్యుల సలహా మేరకు ఒంగోలు రెండవ పట్టణ పోలీసు వైద్య చికిత్స కొరకు రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత












(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 14)

అగ్ని ప్రమాదాల పై జిల్లా ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. మంగళవారం పట్టణంలోని మార్కాపురం జిల్లా అగ్నిమాపక కేంద్ర కార్యాలయం నందు నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందర్భంగా వారోత్సవాలను ప్రారంభించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ నెల 23వ తేదీ వరకు వారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సిబ్బంది అగ్ని ప్రమాదాల పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. వేసవిలో ప్రమాదాల పై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నారులను అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు, ఇతర మండే పదార్థాలకు దూరంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా వంటింట్లో గాలి వెలుతురు ఉండే విధంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్యాస్ లీక్‌ల పై అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను అరికట్టుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 14)

ఎస్సీ బాయ్స్ హాస్టల్ నందు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్ గిద్దలూర్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ముక్కర కిరణ్, ఐటీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకరెడ్డి సజ్జల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 14)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలో అన్ని గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరవలేనిది అన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి పుల్లారావు, ఎంపీడీవో సుజాత, ఏపీవో సుధాకర్, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, పల్లపోతు రమేష్ బాబు, మండవ మురళీమోహన్, ఎంపీటీసీ గంధం స్వప్న, అనుమోలు సుధాకర్ బాబు, చుండి సింగయ్య, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

స్థానిక ముంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా వహించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ నవభారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రముఖ విద్యావేత్తగా, మహామేధావిగా, న్యాయశాస్త్ర కోవిదుడుగా జాతీయ నాయకుడుగా, దళితుల పాలిట పెన్నిధిగా చరిత్ర పుటలలో తనకు తానుగా ప్రత్యేక స్థానంను సంతరించుకున్న మహా మనిషి అని ,నిమ్న కులమున పుట్టినను తన మెద సంపత్తితో అగ్ర స్థానం వహించి సకల జనావళిచే ప్రశంసలు అందుకున్న ఘనుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకుడు ఆర్ జోసెప్ మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అనేక సేవలు చేశాడని ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించేలా ఉండటం ఎంతో గొప్ప విషయం అని విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సమాజానికి ఉపయోగపడేవిధంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్ర బాబు, పి నీలిమ బి శ్యామల, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు వై పూర్ణచంద్రరావు, కె రాయుడు, సతీష్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్










(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 14)

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కంభం పట్టణంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని ప్రజలు గౌరవంతో జరుపుకుంటారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహానేతగా అంబేద్కర్ గారు చిరస్థాయిగా నిలిచారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మౌ అనే ప్రాంతంలో జన్మించారు. చిన్ననాటి నుంచే అనేక సామాజిక వివక్షలను ఎదుర్కొన్న ఆయన, విద్య ద్వారానే సమాజాన్ని మార్చవచ్చని నమ్మి అత్యున్నత విద్యను అభ్యసించారు. కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉన్నత చదువులు పూర్తి చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, దేశ రాజ్యాంగాన్ని రూపుదిద్దే బాధ్యత ఆయనపై పడింది. రాజ్యాంగ రచనా సంఘానికి అధ్యక్షుడిగా వ్యవహరించిన అంబేద్కర్ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల్యాలను ప్రతిబింబించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర అపారమైనది. దళితులు, పేదలు, మహిళలు వంటి అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి విశేషం. సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ, విద్య, ఉపాధి అవకాశాలలో సమానత్వం కోసం నిరంతరం కృషి చేశారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వాలు, ప్రజా సంస్థలు, విద్యాసంస్థలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్నాయి. వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయన ఆశయాలను స్మరించుకుంటున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తున్నారు.

## అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 14)

భారత రాజ్యాంగ నిర్మాత, మహామేధావి, సామాజిక న్యాయ సాధకుడు భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ యర్రగొండపాలెం పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తిదాయక జీవితం, ఆయన చూపిన సమానత్వ మార్గం భారత సమాజానికి చిరస్థాయిగా మార్గదర్శకమని, ఆయన ఆశయాల సాధన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ ముద్దు బిడ్డ ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ యాసిన్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 14)

ఈ దేశం గర్వించదగ్గ ముద్దుబిడ్డ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ అన్నారు . ప్రపంచ మేధావి ,రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కనిగిరి దర్శి చెంచయ్య భవన్ సిపిఐ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని కామ్రేడ్ సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ ఆర్థిక అసమానతలను రూపుమాపి సమసమాజ స్థాపన కోసం భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి, సేవలు నిరుపమానం మరియు చిరస్మరణీయమైనవి అని ఆయన అన్నారు.అణగారిన వర్గాల హక్కుల కోసం, లింగ సమానత్వం కోసం మరియు కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆయన జీవితాంతం పోరాడారన్నారు.రాజ్యాంగ రచన ద్వారా ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం కల్పించిన గొప్ప మేధావి ఆయన అని కొనియాడారు. 'బోధించు, సమీకరించు, పోరాడు' అనే తత్వాన్ని అద్భుతంగా ఆకళింపు చేసుకున్న నాయకుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. మరో ముఖ్య అతిధి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ నేడు కేంద్రంలో ఉన్న బిజెపి కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఉన్న చట్టాలను తీసివేసి పేదలకు దళితులకు మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చేసే విధంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలమైనటువంటి చట్టాలను తీసుకొచ్చి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటు పరం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని దేశాన్ని మతం పేరుతో విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నం చేస్తుందని ఈ ప్రయత్నాలను క్రమంలో మనందరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు కామ్రేడ్ గుజ్జుల బాలిరెడ్డి, మునిసిపల్ వర్కర్స్ రాష్ట్ర నాయకులు షేక్ నాసర్వలి, జిల్లా ఏఐటీయుసీ జిల్లా నాయకులు గంగవరపు కిరణ్, సయ్యద్ అంబ్రెల్లా, కనిగిరి యూనియన్ అధ్యక్షుడు షేక్ ఖాదర్ వలీ, యువజన సంఘం నాయకులు వెలుతురుల మీరావాలి, ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ పవన్ కళ్యాణ్, మహిళా సంఘం నాయకురాలు రాపూర్ అంకమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సోలార్ రూఫ్ టాప్ యూనిట్లతో అందరికీ ఉపయోగం

**ఛార్జీలు తగ్గాలంటే పునరుత్పాదక విద్యుత్తే ప్రత్యామ్నాయం**
**ఒంగోలు నియోజకవర్గంలో పీఎం సూర్యఘర్ అమలుకు రూ.31.18 కోట్లు**
**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

రోజు, రోజుకూ పెరుగుతున్న కరెంట్ వాడకం, పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు, ఖర్చులను తగ్గించుకోవడానికి ప్రజలందరూ సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని దామచర్ల పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలోని ముక్తినూతలపాడు కాలనీలో మంగళవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా గ్రామంలోని ఎస్సీ కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ల వినియోగాన్ని పెంచుకోవాలని ప్రజలకు సూచించారు. సబ్సిడీతో కూడిన సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం




ఉంటుందని అన్నారు. మనం వాడుకునే విద్యుత్ ను మన ఇంటిపైనే ఉత్పత్తి చేసుకునే అవకాశం సోలార్ రూఫ్ టాప్ లో ఉందని వివరించారు. ఒక్కో సోలార్ ప్లాంట్ తో సుమారు 300 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఒంగోలు నియోజకవర్గంలో పీఎం సూర్యఘర్ అమలు కోసం రూ 31.18 కోట్ల నిధులను కేటాయించినట్లు శాసనసభ్యులు



వెల్లడించారు. సోలార్ కనెక్షన్ తీసుకునే బీసీలకు రూ.98 వేలు, ఓసీలకు రూ.78 వేలు సబ్సిడీ ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, డిఈ హరిబాబు, ఏఎంసి చైర్మన్ వెంకట్రావు, కామేపల్లి శ్రీనివాసరావు, రాజ్ విమల్, బాబురావు, దుర్గా మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 14)

యర్రగొండపాలెం అగ్నిమాపక కేంద్రం నందు అగ్నిమాపక వారోత్సవాలు ప్రతి ఏటా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహిస్తారు. 1944 ముంబై ఓడరేవులో జరిగిన అగ్ని ప్రమాదానికి అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పిస్తూ, గోడ పత్రాలను ప్రదర్శించి అగ్ని ప్రమాదాల నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, విద్యార్థులకు, పౌరులకు మాక్ డ్రిల్స్ ద్వారా ప్రాథమిక సూత్రాలు నేర్పించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వైద్యశాల అసిస్టెంట్ సూపరింటెండెంట్ వి శివానంద్, ఎస్ఎఫ్ఓ డి మాల్యాద్రి, ఎల్ఎఫ్ టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలి

**మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 14)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మార్కాపురం ఎస్సీ సెల్ నాయకులతో కలిసి కోర్టు సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ పరిశీలికుడు రాష్ట్ర మాజీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఏ వన్ గ్లోబల్ కళాశాల చైర్మన్ షంషీర్ అలీబేగ్, తర్లబాడు మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, ఆయనతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## టిఎన్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 14)

పొదిలి పట్టణంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏబీఎం పాఠశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, వినమ్రంగా నివాళులర్పించి, బాబాసాహెబ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మహిళా రిజర్వేషన్లో "కోటా" కల్పించటమే అంబేద్కర్కి ఇచ్చే నిజమైన నివాళి

**క్రైస్తవ మతం తీసుకున్న ఎస్సీలకు కూడా రిజర్వేషన్ కల్పించాలి**
**ఎస్సీ, ఎస్టీ సంక్షేమ రక్షణ చట్టాలకు నిధులు విడుదల చేయాలి**
**దళిత నేత నీలం నాగేంద్రరావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 14)

భారత పార్లమెంట్లో ప్రవేశపెట్టబోతున్న 33% మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, కోటా కల్పించడమే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్కి ఇచ్చే నిజమైన నివాళి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత 135వ జయంతి సందర్భంగా ఒంగోలు నీలం పాలెం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం నీలం నాగేందర్రావు మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా ఆనాడు పార్లమెంట్లో మహిళల హక్కుల కోసం ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లు ను ఆనాటి కాంగ్రెస్ ప్రధాని నెహ్రూ, గాంధీ, పటేల్ లు వ్యతిరేకించటంతో మహిళా బిల్లు వీగిపోయిందన్నారు. మహిళా హక్కుల పక్షపాతి అంబేద్కర్ మనస్థాపం చెంది వెంటనే కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశాడు అన్నారు. భారత రాజ్యాంగం 1950 జనవరి 26 అమల్లోకి వచ్చినప్పుడే 18 సంవత్సరాలు నిండిన మహిళలకు కుల మత ప్రాంత విద్య ఆస్తి వివక్ష లేకుండా మహిళలందరికీ ఓటు హక్కు కల్పించిన మహిళ హక్కుల సంరక్షకుడు అంబేద్కర్ అన్నారు. మహిళలకు పునర్వాహ చట్టం, ఆస్తి హక్కు విద్యా చట్టాలు కల్పించాలని పోరాడిన మానవ హక్కుల యోధుడు అంబేద్కర్ మాత్రమే నని అన్నారు. పంచాయితీలు, మున్సిపాలిటీలు, మండలు, జిల్లా పరిషత్తులు మాత్రమే మహిళా రిజర్వేషన్ ప్రస్తుతం అమలు అవుతుందన్నారు. చట్ట సభల్లో మాత్రం ఏ ప్రభుత్వం రిజర్వేషన్ అమలు చేయడం లేదని అన్నారు. ఎమ్మెల్యే లేదా ఎంపీ మరణించిన సందర్భాల్లో మాత్రమే వారి భార్యలకు తిరిగి సీట్లు కేటాయిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఎక్కువగా ఎస్సీ ఎస్టీ లేదా రాజకీయ వంశపారంపర్య కుటుంబాలలో మహిళలకు దా న ధర్మంగా టిక్కెట్లు కేటాయిస్తుందన్నారు. చాలాకాలంగా చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ తొ సహా బిజెపి పార్టీలు కాలయాపన చేస్తున్నాయన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు రిజర్వేషన్ లేకుండా పార్లమెంట్లో పెట్టాలనుకోవడం మోదీ మనువాద పాలనకు నిదర్శనం అన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రాజ్యాంగ వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు ద్వారా వర్గీకరించి అన్ని కులాలకు సమాన వాటా కులాల వారీగా ఉండాలన్న ఆధునిక సనాతన మోదీ, మోదీకి గొడుగు పడుతున్న తెలుగుదేశం జనసేన లాంటి పార్టీలు మనువాద మహిళా బిల్లుపై మౌనం వీడాలన్నారు. అంబేద్కర్ విగ్రహాలకు దండలు వేసి దండాలు పెట్టటమే అంబేద్కర్ ఇచ్చే గౌరవం కాదన్నారు. అలాగే క్రైస్తవ మతం తీసుకున్న ఎస్సీలకు కూడా ఎస్సీ రిజర్వేషన్, ఎస్సీ హోదా కల్పించాలని జస్టిస్ రంగనాథన్ మిశ్రా కమిషన్ ఆమోదించి మోదీ ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేయాలన్నారు కానీ మోదీ ప్రభుత్వం దళిత క్రైస్తవుల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కేజీ బాలకృష్ణన్ కమిషన్ ఏర్పాటు చేసి దళిత క్రైస్తవులను దగా చేస్తుందన్నరు. ప్రభుత్వ రంగ పరిశ్రమలతో సహా రైల్వే స్టేషన్లు, పోర్టులు, విమానాశ్రయాలు కూడా గుజరాతి ఆదాని అంబానీలకు ధారాధత్వం చేస్తూ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లకు మోదీ ప్రభుత్వం తూట్లు పో దుతుందన్నారు. ఎస్సీ ఎస్టీల ఓట్లు కోసమే మోదీ చంద్రబాబులు పోటీలు పడి అంబేద్కర్ విగ్రహాలకు దండలు వేస్తున్నారు కానీ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ఎస్సీ ఎస్టీ రక్షణ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని నేలం నాగేందర్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, ఏలూరు శ్రీను, దేవరపల్లి గోపి, మేడికొండ మురళి, తదితరులు ఉన్నారు.

## సామాజిక న్యాయానికి దారిదీపం అంబేద్కర్

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 14)



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పుల్లలచెరువులో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ సాంబశివరావు, టీడీపీ, వైసీపీ కన్వీనర్లు పోట్ల గోవింద్, దోమకాల వెంకటేశ్వర్లు, తదితర నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎలిసల ఏడుకొండలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పలువురు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతదేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను అందించిన మహనీయుడని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని, సమాజంలో ఉన్న అంటరానితనం, వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు ఆయన చేసిన కృషి అపారమన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిన ఘనత అంబేద్కర్‌దేనని తెలిపారు. విద్య, సామాజిక న్యాయం, హక్కుల సాధనలో యువత అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహనీయుడు అంబేద్కర్ స్ఫూర్తితో సమాజ సేవలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాములు, టీడీపీ మాజీ కన్వీనర్లు పయ్యావుల ప్రసాద్, బాధరయ్య, సర్పంచ్ ఓబులేష్, జనసేన నాయకులు ఆర్మీ బుజ్జి, జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జానకిరఘు, టీడీపీ నాయకులు ఉప్పల హనుమంతు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్కయ్య, మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ యాదవ్, నాయుడుపాలెం ఎంపీటీసీ పెద్దిటి వెంగయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళు లర్పించిన ముండ్ల బ్రదర్స్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 14)



యర్రగొండపాలెంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, దేశ తొలి న్యాయ శాఖ మంత్రి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముండ్ల తిమోతి, ముండ్ల యల్లమందయ్యలు ఆయన విగ్రహానికి పూమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 14)

డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు చిన్నగంజాం అంబేద్కర్ సెంటర్లో వైయస్సార్సీపి మండల క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మేడికొండ బాబురావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండల ఉపాధ్యక్షుడు మేడికొండ సునీల్ మాట్లాడుతూ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం మరియు ప్రతి వర్గం అభివృద్ధి చెందే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేడికొండ చిన్నఅంకయ్య, రావూరి కృష్ణ, గుడిసె చిన్న, కందుల విజయబాబు, బొనికిగల తిమోతి, బొలిమేర శ్రీను, బాపట్ల జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొండూరి గోవిందు, పర్చూరు నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వింగ్ అధ్యక్షులు మార్కాపురం వెంకట రామారావు, కొల్ల వెంకటసుబ్బారావుచౌదరి, వాటుపల్లి విజయరాంప్రసాదు, మండల సెక్రెటరీ ఆసోది సూర్యనారాయణరెడ్డి, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు బాంబే శ్రీను, మండల ఇంటలెక్చువల్ వింగ్ అధ్యక్షులు అక్కల రవీంద్రారెడ్డి, మండల మైనార్టీసీల అధ్యక్షులు షేక్ బాబు, టౌన్ అధ్యక్షులు షేక్ సైదా, కొత్తపాలెం పంచాయతీ అధ్యక్షులు గుమ్మడి ఉమా శంకర్ రెడ్డి, వాటుపల్లి రాములు, షేక్ కరీముల్లా, మేడికొండ పెదబాబు, ముతకని బ్రహ్మయ్య, షేక్ గఫూర్, కొండపాటూరి చిన్న బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 14)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఇటీవల కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన వక్కలగడ్డ మణికంఠ పవన్ కుమార్ కూటమి నాయకులతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి సామాజిక పరిస్థితుల దృష్ట్యా అంటరానితనానికి గురై దాని నిర్మూలనకు తీవ్రంగా కృషి చేసిన ధీరోదాత్తుడు అంబేద్కర్ అన్నారు. నాటి సమాజంలో పేరుకుపోయిన అనేక సామాజిక రాజకీయ ఆర్థిక రుగ్మతలను అవగాహన చేసుకొని వాటి నిర్మూలనకు కంకణం కట్టుకున్న మహా నాయకుడన్నారు. బడుగు, బలహీన వర్గాల వారే కాకుండా భారతీయులు అందరు ఎలాంటి జీవన ప్రమాణాలు అనుసరించాలో నిర్దేశించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ధనిక, పేద అనే తేడా లేని సమాజం భారతదేశంలో నెలకొల్పాలని ఆశించిన ఆదర్శమూర్తి అని, ఇలాంటి విశిష్టత కూడిన జాతీయ భావాలు కలిగిన అంబేద్కర్‌ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చాలా ఇష్టపడతారన్నారు. ఇలాంటి గొప్ప ఆదర్శమూర్తి అంబేద్కర్ సుగుణాలు మనమంతా ఆకళింపు చేసుకుని ఉత్తమ భారత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

## బోయలపల్లి గ్రామంలో హృదయవిదారక సంఘటన పై ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ దిగ్భ్రాంతి





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 14)

యర్రగొండపాలెం నియోజకవర్గం బోయలపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం 10 ఏళ్ల చిన్నారి కొమ్ము శశి, 8 ఏళ్ల బోయలపల్లి దీపన్ నీటి కుంటలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన దురదృష్టకర సంఘటన పై యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ వార్త తెలుసుకున్న వెంటనే ఆయన ప్రభుత్వ హాస్పిటల్ చేరుకుని, మృతుల తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంఘటన సందర్భంగా తల్లీతండ్రులందరికీ విజ్ఞప్తి చేస్తూ, పిల్లలు మన భవిష్యత్తు. వారి భద్రత కోసం ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. గ్రామాల్లోని నీటి కుంటలు, గుంటలు, బావులు సరైన రక్షణ చేయించుకోవాలి. పిల్లలను ఒంటరిగా వదిలేయకుండా పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూర్చాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నాని చెప్పారు.

## బద్వేల్ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తాం

**విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కులాయప్ప**



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 14)

బద్వేల్ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే తమ లక్ష్యమని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం కులాయప్ప, అర్బన్ ఏఈఈ మేరీ షర్మిల రాణి, రూరల్ ఏఈఈ శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బద్వేల్ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు సంభవిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యార్థం ఇటీవల విద్యుత్ అంతరాయం కొన్ని రోజులుగా ఏర్పడుతుందని ఇందుకు విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. అలాగే బద్వేల్ 132/33కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా బుధవారం ఉదయం 6.00గంటల నుండి 10 గంటల వరకు బద్వేల్, గోపవరం, అట్లూరు, బి మఠం మండల పరిధిలోని సబ్ స్టేషన్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మైదుకూరు ఏఈ లక్ష్మీపతి, బద్వేలు డిఈ వి కుళ్ళాయప్పలు తెలిపారు. ప్రజలందరూ సహకరించగలరని వారు కోరారు.

# అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి







(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 14)

అగ్నిమాపక వారోత్సవాలను మంగళవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక ఇంచార్జ్ ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి, శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లె వెంకట సుబ్బారెడ్డి చేతుల మీదుగా కరపత్రాలను, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలువేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎక్సైజ్ సిఐ సీతారామరెడ్డి కి పలువురు అగ్నిమాపక సిబ్బంది గౌరవ వందనంతో ఆహ్వానించారు. అనంతరం సీఐ సీతారామిరెడ్డి, హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించి అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అగ్ని ప్రమాదాల నివారణకు ఎంతగానో కృషి చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ప్రజలందరూ కూడా అగ్ని ప్రమాదాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవించినపుడు మనోధైర్యంగా ఎదుర్కొంటూ అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ఇటీవల బద్వేల్ ప్రాంతంలో జరిగిన అనేక ప్రమాదాలలో అగ్నిమాపక సిబ్బంది నిరంతరాయంగా శ్రమించి ప్రజలకు రక్షణగా నిలబడ్డారన్నారు. ప్రజలందరికీ అగ్ని ప్రమాదాల పట్ల అనేకచోట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అగ్ని ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలను వారు కొనియాడారు. అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఆపదలో ఉన్నవారిని కాపాడటమే లక్ష్యంగా అగ్నిమాపక సిబ్బంది చేసే సాహసాలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వారు కొనియాడారు. వేసవి కాలం దృష్ట్యా మంటలు త్వరగా వ్యాపించే అవకాశం ఉన్నందున, గృహాల్లోనూ, వ్యాపార సముదాయాల్లోనూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కేవలం వారోత్సవాల సమయంలోనే కాకుండా, ప్రతి రోజూ అగ్నిమాపక నిబంధనలను పాటించడం ద్వారా భారీ ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించవచ్చని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో అగ్నిమాపక యంత్రాల వినియోగంపై కనీస అవగాహన కలిగి ఉండాలని, యువత సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అగ్నిమాపక ఇంచార్జ్ ఆఫీసర్ చంద్రుడు మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలు పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలో వారం రోజులు పాటు ఆర్టీసీ బస్టాండ్, పెట్రోల్ బంకులు, అపార్ట్మెంట్లు, గవర్నమెంట్ స్కూల్స్, కాలేజీలు, అనేక చోట్ల అగ్ని ప్రమాదాల వారోత్సవాలను నిర్వహించి అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్స్ సుధాకర్, హరికృష్ణ, డ్రైవర్ ఆపరేటర్స్ జి చెన్నయ్య, పి మాబురెడ్డి, ప్రభాకర్, ఫైర్ మాన్స్ పి సిద్దేశ్వర్, బి శ్రీనివాసులు, పాములేట్ నాయక్, హోంగార్డ్స్ బాలయ్య, రాజు, రాజశేఖర్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కీర్తిపాడు గ్రామంలో సూర్యఘర్ పథకం ప్రారంభం









(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఏప్రిల్ 14)

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం సంతనూతలపాడు నియోజకవర్గం మద్దిపాడు మండలం కీర్తిపాడు గ్రామంలో పీఎం సూర్యఘర్ ఎస్సీ, ఎస్టీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి పథకాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల ఇళ్ల పై 2 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రాయితీ అందించగా, మిగిలిన ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 20.18 లక్షల ఎస్సీ, ఎస్టీ విద్యుత్ కనెక్షన్లు ఉండగా, ప్రతి గృహానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించబడుతోంది. ఒకో గృహానికి సుమారు రూ.1.25 లక్షల వ్యయంతో ఈ పథకం అమలు చేయబడుతుంది. మొదటి విడతలో సుమారు రూ.1200 కోట్ల వ్యయంతో 7.7 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఈ పథకం అమలు చేయబడుతుంది. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, మద్దిపాడు మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, అడకా స్వాములు, మదంపల్లి శ్రీనివాసరావు, మండల సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్), గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేల్‌లో 'ఆకాశ కన్ను'.. డ్రోన్ కెమెరాతో పోలీసుల హైటెక్ నిఘా







(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 14)

బద్వేల్ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు అర్బన్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పోలీసు యంత్రాంగం మొదటిసారిగా డ్రోన్ కెమెరాను ప్రయోగాత్మకంగా ఎగురవేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ భద్రతపై కీలక వ్యాఖ్యలు చేశారు.

నేరగాళ్లకు హెచ్చరిక.. అసాంఘిక కార్యకలాపాలకు చెక్

ఽపట్టణంలోని రద్దీ ప్రాంతాలతో పాటు గంజాయి విక్రయాలు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగే మారుమూల ప్రాంతాలపై ఇకపై డ్రోన్ ద్వారా నిరంతరం నిఘా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే డ్రోన్ కెమెరా దృశ్యాల ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఽపట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు డ్రోన్ నిఘా ఎంతగానో ఉపయోగపడుతుందని సీఐ రామకృష్ణ పేర్కొన్నారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడినప్పుడు, దానికి కారణమైన వాహనాలను మరియు ఆక్రమణలను ఆకాశం నుండి గుర్తించి, వెంటనే క్లియర్ చేసేందుకు సిబ్బందిని అప్రమత్తం చేస్తామన్నారు.

నిరంతర నిఘా : పండుగలు, ఊరేగింపులు మరియు రాజకీయ సభల సమయంలో జనసందోహాన్ని నియంత్రించేందుకు డ్రోన్ కెమెరాలు కీలకంగా మారనున్నాయి.

రాత్రి వేళల్లో నిఘా : చీకటి ప్రాంతాల్లో కూడా కదలికలను పసిగట్టేలా ఈ డ్రోన్ల వినియోగం ఉంటుంది. పోలీసుల ఈ హైటెక్ చర్యతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి పట్టణాన్ని నేరరహితంగా తీర్చిదిద్దాలని ఎస్ఐ కొండారెడ్డి, ఎస్ఐ నాగ చిరంజీవి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ క్రాంతి కుమార్‌కు ఘన సన్మానం




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 14)

బద్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన డాక్టర్ క్రాంతి కుమార్‌ను మంగళవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, కార్యదర్శి కత్తి బ్రహ్మయ్యతో పాటు పలువురు శాలువా పూలమాలలతో పలువురు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య గౌరవ సలహాదారు ధనుంజయ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి సింగసాని రవీంద్రనాథ్, ఉపాధ్యక్షులు రామసుబ్బయ్య, ముండ్లపాటి పిచ్చయ్య, ఆనందరావు, కొప్పు శ్రీరాములు, శ్రీనివాసులు, శ్రీనివాసులు రెడ్డి, బాల ఓబయ్య, శ్రీరాములు, ఒక రామయ్య, సుబ్బరాయుడు, కొండయ్య, రామసుబ్బయ్య, తోపాటు పలువురు మాట్లాడుతూ దివ్య హాస్పిటల్ డాక్టర్ క్రాంతికుమార్ శ్రీదివ్య హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య తేజాలు బద్వేల్ పట్టణంలో అనేక సంవత్సరాలగా నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వారి సేవలు మరువలేనివన్నారు. కార్పొరేట్ స్థాయిలో బద్వేల్ పట్టణంలో బిపిఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అనుభవశీవున్న ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేపట్టడంలో వారు విద్యావేత్తగా తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఒక డాక్టర్ గా ఒక పాఠశాల కరస్పాండెంట్ గా బద్వేల్ పట్టణంలో వారి సేవలను గుర్తించి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి బద్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్గా నియమించడం సంతోషకరమన్నారు. బద్వేల్ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా డాక్టర్ క్రాంతి కుమార్ కృషి చేయాలని అనంతరం నూతన కమిటీగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ క్రాంతికుమార్, జహంగీర్ భాషాలకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో దివ్య హాస్పిటల్ ద్వారా నిరుపేద ప్రజలకు మెరిగైన వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. తమను బద్వేల్ ప్రజలందరూ ఆదరించి తమ ఉన్నత స్థాయికి ఎంతగానో కృషి చేశారన్నారు. విద్య వైద్యం పట్ల ప్రజలకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అలాగే బద్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే ప్రజలందరికీ అవసరమైన వైద్య సేవలు అందించే విధంగా తాము కృషి చేస్తామన్నారు. ఈ సేవ చేసుకొనుటకు అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది, పలువురు పెన్షనర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.





